www.jananinadam.com

Follow :

జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

మంగళవారం 27-10-2026

సంపుటి : 2 సంచిక : 169

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



2వ పేజీలో...

రాహుల్ గాంధీకి కోర్టులో

భారీ ఊరట

- అమిత్ షాపై వ్యాఖ్యల కేసులో రాహుల్ నిర్దోషిగా తీర్పు
- రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం కాదని కోర్టు స్పష్టీకరణ
- 2018 కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ఈ వ్యాఖ్యలు
- బీజేపీ నేత విజయ్ మిశ్రా ఫిర్యాదుతో విచారణ
- 2023లో కోర్టుకు హాజరై బెయిల్ పొందిన రాహుల్

- మహాలక్ష్మి పథకంతో మహిళలకు రూ.10,000 కోట్ల ఆదా
- రోజూ 35 లక్షల మందికి పైగా మహిళలు వినియోగించుకుంటున్న పథకం
- ఈ పథకం మహిళల ఆత్మగౌరవానికి, స్వేచ్ఛకు, స్వావలంబనకు ప్రతీక

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఓ కీలక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళ లు ఇప్పటివరకు ఏకంగా రూ. 10, 000 కోట్లకు పైగా ఆదా చేసుకున్నా రని టీజీఎన్ఆర్టీసీ వెల్లడించింది. పథకం ప్రారంభమైన నాటి నుంచి సుమారు 28 నెలల్లో 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని తెలిపింది.




2వ పేజీలో...

290 కోట్లు దాటిన మహిళల ఉచిత బస్సు

ప్రయాణాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2వ పేజీలో...

నాలుగోసారి బ్రెజిల్ అధ్యక్షుడిగా

ట్రంప్ వ్యతిరేకి లూలా డ సిల్వా

ప్లావియో బోల్సోనారోపై ఘన విజయం..!

ఢిల్లీ,: లాటిన్ అమెరికా ఖండంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన బ్రెజిల్ రాజకీయాల్లో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. హోరాహోరీగా సాగిన అధ్యక్ష ఎన్నికల పోరులో దిగ్గజ నాయకుడు, బ్రెజిల్ ప్రస్తుత అధ్యక్షుడు లూయిస్ ఇనాసియో లూలా డ సిల్వా ఘన విజయం సాధించారు. నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ ఎన్నికల్లో వామపక్ష నాయకుడైన లూలా.. తన ప్రత్యర్థి, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో కుమారుడు, సెనేటర్ ఫ్లావియో బోల్సోనారో ను ఓడించారు. తద్వారా బ్రెజిల్ అధ్యక్షుడిగా నాలుగోసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. సుపీరియర్ ఎలక్టోరల్ కోర్ట్ విడుదల చేసిన అధికారిక ఫలితాల ప్రకారం.. లూలా డ సిల్వాకు 51.8 శాతం ఓట్లు రాగా..



రాహుల్ గాంధీ కాన్వాయ్‌లో

ప్రమాదం

పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఘటన

రాహుల్ ప్రయాణిస్తున్న కారు సురక్షితం

ఐదు వాహనాలు, అంబులెన్స్ ఢీకొన్నట్లు నివేదికలు

పలువురు కార్యకర్తలు, భద్రతా సిబ్బందికి గాయాలైనట్లు సమాచారం

2వ పేజీలో...



2వ పేజీలో...

మహారాష్ట్ర సీఎంతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



- జెండా పండుగలప్పుడే అధికారులకు గుర్తుకొస్తున్న పార్కు
- తుప్పుపట్టిన పరికరాలు..
- దెబ్బతిన్న వాకింగ్ ట్రాక్
- ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ ఏదీ?


కోదాడ మున్సిపాలిటీ నిర్వహణపై పట్టింపు ఏదీ?

2వ పేజీలో...

పేరుకే గాంధీ పార్క్..

అంతా అధ్వానమే!

కోదాడ, అక్టోబర్ 26: ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాల్సిన కోదాడ మున్సిపాలిటీ వరిధిలోనిగాంధీ పార్క్ నేడు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యా నికి నిలువెత్తు నిదర్శనంగా మారిం ది. ఆహ్లాదాన్ని పంచాల్సిన ఆవరణ, వ్యాయామానికి ఉపయోగపడాల్సిన పరికరాలు తుప్పుపట్టి మూలకు చేరా యి. నడకకు అనువుగా ఉండాల్సిన



వాకింగ్ ట్రాక్ బండరాళ్లు పైకి తేలి అధ్వానంగా మారింది. మరుగుదొడ్ల నుంచి వెలువడే దుర్వాసనతో పార్కు లోకి వెళ్లాలంటేనే కోదాడ పట్టణ ప్రజలు ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు ఉదయం వేళల్లో వందలాది మందికి ఆరోగ్యాన్ని వంచిన ఈ పార్క్.. ఇప్పుడు పాలకుల, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యానికి ఆనవాలుగా నిలుస్తోంది. జాతీయ పండుగలప్పుడు జెండా ఎగురవేసేందుకు వచ్చే నాయకులు, అధికారులు.. ఆ తర్వాత పార్క్ నిర్వహణను మాత్రం గాలికొదిలేస్తున్నారనే విమర్శలు తీవ్రస్థాయిలో వినిపిస్తున్నాయి.



రాష్ట్రపతి తో గవర్నర్ భేటీ

హైదరాబాద్, అక్టోబర్ 26, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లాతో కలిసి సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ రాష్ట్రపతికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రాష్ట్రపతితో గవర్నర్ భేటీ అయ్యారు.



తెలంగాణలో వడ్లకు..

రికార్డు స్థాయిలో ధరలు

క్వింటాల్‌కు రూ. 5,000 దాటిన రేటు!

- కేశముద్రం మార్కెట్‌లో క్వింటాలు జై శ్రీరామ్ వడ్లు రూ. 5,016
- సాగు తగ్గడం, పొరుగు రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడమే కారణం
- ప్రభుత్వ మద్దతు ధరను మించిపోవడంతో పౌరసరఫరాల శాఖకు సవాల్
- రిటైల్ మార్కెట్‌లో కిలో బియ్యం ధర రూ. 100కు చేరిక

హైదరాబాద్: తెలంగాణ రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ సిరుల పంట పండిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో వరి ధాన్యానికి ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో ధర లభిస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేశముద్రం వ్యవసాయ మార్కెట్‌లో 'జై శ్రీరామ్' రకం వడ్లు ఏకంగా క్వింటాలుకు రూ. 5,016 పలికి ఆల్ టైమ్ రికార్డు సృష్టించాయి. రాష్ట్రవ్యాప్తంగా నల్గొండ, కరీంనగర్, ఖమ్మం వంటి జిల్లాల్లో సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 3,000 నుంచి రూ. 3,500 వరకు ధర లభిస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2వ పేజీలో...

ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు..

తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు



- ప్రధాని తండ్రిని ఉద్దేశించి ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు
- తీవ్రంగా ఖండించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు
- అధికారానికి దూరమవడంతో కాంగ్రెస్‌లో అసహనం అని వ్యాఖ్య

హైదరాబాద్: ప్రధాని మోదీని ఉద్దేశిం చి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తెలం గాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత ఇంత దిగజారుడు భాష మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు.

నాలుగోసారి బ్రెజిల్ అధ్యక్షుడిగా ట్రంప్ వ్యతిరేకి లూలా డ సిల్వా..



బోల్సోనారోకు 48.2 శాతం ఓట్లు దక్కాయి. దాదాపు 40 లక్షల ఓట్ల తేడాతో లూలా ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. కాగా బ్రెజిల్‌లో 1980లలో ప్రజాస్వామ్యం పునరుద్ధరణ తర్వాత.. ఓ ఎన్నికల్లో మొదటి విడత ఓటింగ్‌లో రెండో స్థానంలో నిలిచిన నాయకుడు రన్‌ఆఫ్ పోరులో గెలిచి దేశాధ్యక్షుడు కావడం ఇదే తొలిసారి. అక్టోబర్ 4న జరిగిన మొదటి విడత పోలింగ్‌లో ప్లావియో బోల్సోనారో 47 శాతం ఓట్లతో ముందంజలో ఉండగా.. లూలా 45 శాతం ఓట్లతో రెండో స్థానానికి పరిమితమయ్యారు. అయితే ఆ తర్వాత లూలా తన ప్రచార వ్యూహాన్ని మార్చారు. 'మళ్లీ బోల్సోనారో వద్దు' అనే నినాదంతో భారీ ర్యాలీలు నిర్వహించడం, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి చొచ్చుకెళ్లడం, సంక్షేమ పథకాలు, ప్రజా రవాణాపై ఇచ్చిన హామీలు ఆయనను విజయం వైపు నడిపించాయి. ఫలితాలు

మొదటిపేజీ తరువాయి...

వెలువడగానే సావోపాలో సహా బ్రెజిల్‌లోని అనేక ప్రధాన నగరాల్లో లూలా మద్దతుదారులు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. మాజీ కార్మిక నాయకుడైన లూలా.. 2003 నుంచి 2010 వరకు బ్రెజిల్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ తర్వాత కొన్ని అవినీతి కేసుల కారణంగా జైలుపాలైనప్పటికీ, కోర్టు ఆ కేసులను కొట్టివేసిన అనంతరం 2023లో మళ్లీ అధికారంలోకి వచ్చారు. ఆయన పాలనలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తగ్గడమే కాకుండా సంక్షేమ పథకాలు విస్తరించడంతో ప్రజల్లో మంచి ఆదరణ లభించింది. అయితే తాజా ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించినప్పటికీ వచ్చే ఏడాది జనవరి 5 నుంచి ప్రారంభమయ్యే లూలా నాలుగో విడత పాలన అంత సులువుగా ఉండేలా కనిపించడం లేదు. బ్రెజిల్ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి కన్జర్వేటివ్ (రైట్-వింగ్) పార్లమెంట్ ఎన్నికైంది. బోల్సోనారో నేతృత్వంలోని లిబరల్ పార్టీ, దాని మిత్రపక్షాలకు ఉభయసభల్లో భారీ మెజారిటీ లేదా సమాన బలం ఉండే అవకాశం ఉంది. దీనికి తోడు దేశంలో ఆర్థిక లోటు, పెరిగిన జీవన వ్యయం, పెరిగిపోతున్న ప్రజా రుణాలు, తీవ్రమైన రాజకీయ వర్గపోరు లూలా ముందున్న ప్రధాన సవాళ్లు. అయినప్పటికీ ఈ విజయం లాటిన్ అమెరికాలో బలపడుతున్న రైట్-వింగ్ ప్రభావాన్ని నిరోధించడంలో కీలకపాత్ర పోషించిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

తెలంగాణలో వడ్లకు రికార్డు స్థాయిలో ధరలు

మొదటిపేజీ తరువాయి...

ధరల పెరుగుదలకు కారణాలివే..: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు గతేడాదితో పోలిస్తే సుమారు 14 శాతం తగ్గడం, ఎల్ నినో ప్రభావం వంటి కారణాలతో దిగుబడిపై అంచనాలు మారాయి. ఇదే సమయంలో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాల నుంచి ప్రైవేట్ వ్యాపారులు, రైస్ మిల్లర్ల నుంచి భారీ డిమాండ్ ఏర్పడింది. కొందరు వ్యాపారులు రైతులకు అడ్వాన్సులు ఇచ్చి మరీ పంటను కొనుగోలు చేస్తుండటంతో బహిరంగ మార్కెట్‌లో పోటీ పెరిగింది. ఫలితంగా, ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

ప్రభుత్వానికి సవాల్.. వినియోగదారులపై భారం: ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. ప్రభుత్వం ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,461 మద్దతు ధర ప్రకటించగా, ఎంపిక చేసిన 7 సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తోంది. దీంతో ప్రభుత్వానికి అమ్మితే రైతుకు గరిష్ఠంగా రూ. 2,961 లభిస్తుంది. అయితే, బహిరంగ మార్కెట్‌లో రూ. 3,500 ధర పలుకుతుండటంతో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వైపు చూడటం లేదు. ఇది ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కోసం సన్న బియ్యాన్ని సేకరించాలనుకుంటున్న ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. మరోవైపు, ఈ ధరల పెరుగుదల ప్రభావం సామాన్య వినియోగదారులపై పడుతోంది. రిటైల్ మార్కెట్‌లో సన్న రకం



బియ్యం కిలో ధర రూ. 90 నుంచి రూ. 100కి చేరింది.

రైతుల హర్షం.. ప్రభుత్వ స్పందన: "వరికి ఒక్కసారిగా ఇంత ధర పెరుగుతుందని అనుకోలేదు. పెరిగిన ధరలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది" అని ఓ రైతు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాగా, సన్న రకం బియ్యం ధరల పెరుగుదలకు ఎల్ నినో ప్రభావమే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో తాను సన్న రకం వరి సాగును ప్రోత్సహించినప్పుడు విమర్శలు వచ్చాయని, కానీ ఇప్పుడు దాని ప్రయోజనం రైతులకు అందుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 'జై శ్రీరామ్' రకంతో పాటు, ఆర్ఎన్ఆర్ వంటి ఇతర సన్న రకాలకు కూడా క్వింటాలుకు రూ. 4,300 వరకు ధర పలుకుతోంది. రాబోయే నవంబర్, డిసెంబర్ నెలల్లో పంట కోతలు పూర్తిస్థాయికి చేరిన తర్వాత ధరల తీరు ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

పేరుకే గాంధీ పార్క్.. అంతా అధ్వానమే!



జెండా పండుగలప్పుడే హడావుడి!: ఆగస్టు 15, జనవరి 26న గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగురవేసేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు పార్కుకు వస్తుంటారు. ఆ నమయాల్లో మాత్రం పార్కు ముస్తాబవుతుంది. కానీ, కార్యక్రమాలు ముగియగానే వెనుదిరిగే వారు, ఆ తర్వాత పార్క్ నిర్వహణను వట్టించుకోవడం కరువైందని స్థానికులు విమర్శిస్తున్నారు. జాతీయ నాయకుల విగ్రహాల వద్ద నివాళులర్పించే సమయంలో చూపించే హడావుడి.. పార్క్ నిర్వహణ విషయంలో ఎందుకు చూపించడం లేదని కోదాడ పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. జెండా ఎగురవేసే రోజుల్లోనే పార్కు గుర్తుకొస్తుందా? మిగిలిన రోజుల్లో దాని నిర్వహణ బాధ్యత ఎవరిది? అని మండిపడుతున్నారు. వ్యాయామ పరికరాలు తుప్పుపట్టాయి.. ట్రాక్ ధ్వంసం!: గతంలో ఉదయం, సాయంత్రం

మొదటిపేజీ తరువాయి...

వేళల్లో పట్టణ ప్రజలు వాకింగ్, వ్యాయామం కోసం గాంధీ పార్కును ప్రధానంగా వినియోగించుకునేవారు. ప్రస్తుతం అక్కడ వ్యాయామ పరికరాలు విరిగిపోయి, మరికొన్ని తుప్పుపట్టి నిరుపయోగంగా మారాయి. నడక కోసం ఏర్పాటు చేసిన ట్రాక్ పూర్తిగా దెబ్బతిని బండరాళ్లు పైకి తేలడంతో వాకింగ్ చేసేవారు తరచూ కిందపడి గాయాలపాలవుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, ఆరోగ్య పరిరక్షణ కోసం నిత్యం పార్కుకు వచ్చే వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కనీసం పరికరాలకు మరమ్మతులు చేయించి, ట్రాక్‌ను పునరుద్ధరించాలనే కనీస ఆలోచన కూడా మున్సిపల్ అధికారులకు లేకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్ల దుర్వాసన.. చెత్తాచెదారంతో అవస్థలు!: పార్కులోని మరుగుదొడ్లు సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో అపరిశుభ్రంగా మారి తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీనికి తోడు పార్కు ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పరిసరాలు నరకప్రాయంగా మారాయి. ఆహ్లాదకరమైన వాతావరణంలో కొంతసేపు గడపాలని, మానసిక ప్రశాంతత కోసం వచ్చే ప్రజలకు ఇక్కడి పరిస్థితులు తీవ్ర ఇబ్బందికరంగా మారుతున్నాయి. పార్కును నిరంతరం పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత కోదాడ మున్సిపాలిటీపై ఉన్నప్పటికీ, కనీస పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రజాధనం ఖర్చు.. నిర్వహణ గాలికి!: ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వ నిధులతో లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన పార్కును సక్రమంగా నిర్వహించలేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరికరాలు విరిగిపోయే వరకు, వాకింగ్ ట్రాక్ ధ్వంసమయ్యే వరకు అధికారులు ఏం చేస్తున్నారని పట్టణవాసులు నిలదీస్తున్నారు. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మున్సిపాలిటీకి లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పార్క్ నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించి, మరమ్మతులు చేపట్టడంతోపాటు నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించేనా?: కోదాడ పట్టణ ప్రజలకు ఏకైక దిక్కైన గాంధీ పార్క్ ఇలా నిర్లక్ష్యానికి గురికావడం పట్ల సర్వత్రా ఆవేదన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి విరిగిపోయిన వ్యాయామ పరికరాలను మరమ్మతు చేయడం, వాకింగ్ ట్రాక్‌ను పునరుద్ధరించడం, మరుగుదొడ్లను శుభ్రం చేయడం వంటి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరుతున్నారు.

290 కోట్లు దాటిన మహిళల ఉచిత బస్సు ప్రయాణాలు

మొదటిపేజీ తరువాయి...

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజూ 35 లక్షల మందికి పైగా మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. దీనివల్ల టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల వాటా 40 శాతం నుంచి 67 శాతానికి పైగా పెరిగింది. మహిళల నుంచి వస్తున్న భారీ స్పందనతో మొత్తం ఆక్యుపెన్సీ రేటు కూడా 69 శాతం నుంచి 98 శాతానికి చేరడం విశేషం. తాము అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఈ పథకాన్ని ప్రారంభించామని ప్రభుత్వం పలు సందర్భాల్లో గుర్తుచేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ... మహాలక్ష్మి పథకం కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదని, మహిళల ఆత్మగౌరవానికి, స్వేచ్ఛకు, స్వావలంబనకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మహిళలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గిందని, వారు విద్య, ఉపాధి, ఇతర అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించగలుగుతున్నారని తెలిపారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా మరిన్ని బస్సు సర్వీసుల ను నడిపేందుకు టీజీఎస్ఆర్టీసీ చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

మహారాష్ట్ర సీఎంతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

మొదటిపేజీ తరువాయి...

ముంబయి: మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ముంబయిలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్‌హౌస్‌లో వీరి సమావేశం జరిగింది. ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్రాణహిత నదిపై నిర్మించనున్న తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు ఖరారు అంశంపై ఫడణవీస్‌తో రేవంత్ చర్చిస్తున్నారు. ఈ భేటీలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తుమ్మిడిహెట్టిపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజంటేషన్ ఇచ్చారు. గతంలో మహారాష్ట్ర అంగీకరించిన 148 మీటర్ల వద్ద ఏ మేరకు ముంపు ఏర్పడుతుంది?ఎంత నీరు తరలించేందుకు వీలుంటుంది? 152 మీటర్ల వద్ద నిర్మిస్తే ఎలాంటి పరిస్థితులు ఉంటాయనే దానిపై మహారాష్ట్ర సీఎంకు రేవంత్ వివరించనున్నారు.

రాహుల్ గాంధీ కాన్వాయ్‌లో ప్రమాదం

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ,: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో ప్రమాదం చోటుచేసుకుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఆయన కాన్వాయ్‌లో వెనుక వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. అయితే రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న కారు మాత్రం ప్రమాదానికి గురికాలేదు. ఆయన సురక్షితంగా ఉన్నారు. సోమవారం లఖ్‌నవూ నుంచి సుల్తాన్‌పుర్‌కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

ఎక్స్‌ప్రెస్‌వేపై ఢీకొన్న వాహనాలు: సుల్తాన్‌పుర్ జిల్లాలోని హలియాపుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఎక్స్‌ప్రెస్‌వే 89.5 కిలోమీటర్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. కొన్ని నివేదికల ప్రకారం.. కాన్వాయ్‌లోని ఐదు వాహనాలు, ఓ అంబులెన్స్ పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, భద్రతా సిబ్బంది గాయపడినట్లు సమాచారం. అయితే, క్షతగాత్రుల సంఖ్యపై స్పష్టత లేదు. కోర్టు విచారణకు వెళ్తుండగా..: 2018లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన



వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో విచారణ కోసం రాహుల్ గాంధీ సుల్తాన్‌పుర్ కోర్టుకు వెళ్తున్నారు. ఈ కేసులో సోమవారం తీర్పు వెలువడనున్న నేపథ్యంలో ఆయన లఖ్‌నవూ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరారు. ఈ క్రమంలోనే కాన్వాయ్ వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. ప్రమాదానికి గల కారణాలు, గాయపడిన వారి పరిస్థితిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

రాహుల్ గాంధీకి కోర్టులో భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ,: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కోర్టులో ఊరట లభించింది. 2018లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరువునష్టం కలిగించేలా లేవని కోర్టు స్పష్టం చేసింది. సోమవారం తీర్పు వెలువడిన సమయంలో రాహుల్ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో వ్యాఖ్యలు: 2018లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో బెంగళూరులో జరిగిన సభలో అమిత్ షాపై రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తిపై హత్య కేసు ఆరోపణలున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగించాయని ఆరోపిస్తూ బీజేపీ నేత విజయ్ మిశ్రా అదే ఏడాది ఆగస్టు 4న సుల్తాన్‌పుర్ కోర్టులో ఫిర్యాదు చేశారు. దీంతో రాహుల్‌పై క్రిమినల్ పరువునష్టం కేసు నమోదైంది. ఐదేళ్లకు పైగా సాగిన న్యాయపోరాటం: ఈ కేసులో విచారణకు హాజరు కావాలని 2023లో కోర్టు రాహుల్‌ను ఆదేశించింది. అనంతరం ఆయన కోర్టుకు హాజరై బెయిల్ పొందారు. రాహుల్ ప్రసంగానికి సంబంధించిన వాయిస్ నమూనాను పోల్చాలని ఫిర్యాదుదారు కోరినా, దిగువ కోర్టు ఆ అభ్యర్థనను తిరస్కరించింది. ఆ నిర్ణయాన్ని సవాలు చేస్తూ చేసిన పిటిషన్లను కూడా పైకోర్టులు కొట్టివేశాయి. తాజాగా తుది తీర్పు వెలువరిస్తూ రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం పరిధిలోకి రావని కోర్టు పేర్కొంది.

ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు... గత పన్నెండున్నర ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్రమైన అనహనం కనిపిస్తోందని విమర్శించారు. ఆ నిరాశా నిస్పృహల నుంచే మోదీ తండ్రిని కూడా నిందిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడిన సభలో వేదికపై ఉన్న నేతల కంటే కింద ఉన్న ప్రేక్షకులు చాలా తక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీహార్‌లోని పాట్నాలో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా... ఓ వ్యక్తి మోదీ ఓడిపోరంటూ నినాదాలు చేశారు. దీనికి స్పందించిన ఖర్గే.. 'మోదీ కా బాప్ భీ జాయేగా' (మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ నేతలు ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పాట్నాలోని పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నేతలు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది.

అధికారిపై కలెక్టర్ ఆగ్రహం.. సస్పెన్షన్‌కు ఆదేశాలు

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆగ్రహం



కల్వకుర్తి: ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించకపోవడంపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 75 శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలు అందిస్తున్నప్పటికీ, రైతులకు సమాచారం అందక ప్రైవేటుగా కొనుగోలు చేస్తున్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్.. విధుల్లో నిర్లక్ష్యం వహించిన మండల పశుసంవర్ధక శాఖ ఏవో డాక్టర్ నాగరాజును సస్పెండ్ చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఏఈఓ సురేష్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని సూచించారు. సోమవారం కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో సోమవారం కలెక్టర్ పర్యటించి వ్యవసాయ క్షేత్రం, డైరీ ఫామ్‌ను పరిశీలించారు. గ్రామానికి చెందిన రైతు తాజుద్దీన్ వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేసిన ఫామ్ పాండ్‌ను సందర్శించి నీటి

వినియోగం, వ్యవసాయ కార్యకలాపాల గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతు కృష్ణయ్య మూడున్నర ఎకరాల్లో నిర్వహిస్తున్న డైరీ ఫామ్‌ను పరిశీలించారు. పశువుల పోషణ, దాణా, పచ్చిమేత లభ్యతపై ఆరా తీశారు. గడ్డి విత్తనాలను ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించగా, ప్రైవేటుగా కొనుగోలు చేస్తున్నట్లు రైతు తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ పథకం గురించి తమకు తెలియదని, అధికారులు సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని స్పష్టం: దీంతో రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల గురించి తెలియజేయాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని కలెక్టర్ ప్రశ్నించారు. అర్హులైన రైతులకు ప్రభుత్వ రాయితీలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు భావించి సంబంధిత అధికారిపై సస్పెన్షన్‌కు ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, డైరీ ఫామ్‌ల ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో యాదయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకం

చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూర్, అక్టోబర్ 26 : సత్యం, ధర్మం, న్యాయం, మానవీయ విలువల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం, ఆయన రచించిన రామాయణ మహాకావ్యం సమాజానికి స్ఫూర్తిదా యకమని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని సోమవారం నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రామాయణం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన అమూల్యమైన సాహిత్య సంపద అని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి బోధనలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని, ఆయన చూపిన సత్యధర్మాల మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఊట్కూర్ మండలం నిడుగుర్తి, చిన్నపోర్ల, పెద్ద పోర్ల, కొత్తపల్లి తదితర గ్రామాల్లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహర్షి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి ఆశయాలను స్మరించుకున్నారు. ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు.



వీరుడా.. వందనం!

ఆదివాసీ సంప్రదాయ పూజలతో జోడేఘాట్‌లో కుమురం భీంకు ఘన నివాళి

భీం మనుమడు సోనేరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

తమ ఆరాధ్య వీరుడికి జోహార్లు అర్పించిన ఆదివాసీలు

పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు

ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన గిరిజనులు



జననినాదం,కెరమెరి ,సిర్పూర్(యు), అక్టోబర్ 26: ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజన వీరుడు కుమురం భీంకు జోడేఘాట్ వేదికగా ఘన నివాళులర్పించారు. ఆయన 86వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం జోడేఘాట్ జనసంద్రమైంది. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి ఆదివాసీలు, గిరిజనులు తండోపతండాలుగా తరలివచ్చి తమ ఆరాధ్య దైవం, పోరాట యోధుడైన కుమురం భీంను స్మరించుకున్నారు. సంప్రదాయ ఆచారాలు, పూజల నడుమ తమ వీరుడికి జోహార్లు అర్పించారు. ఎటుచూసినా గిరిజన జెండాలు, సంప్రదాయ వస్త్రధారణలో వచ్చిన ఆదివాసీలు, భీం నినాదాలతో జోడేఘాట్ పరిసరాలు మార్మోగాయి.

సంప్రదాయ పూజలతో ప్రారంభం...

కుమురం భీం మనుమడు సోనేరావు ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజనులు సంప్రదాయ పూజలు నిర్వహించారు. గిరిజన ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా జెండాల వద్ద ప్రత్యేక పూజలు చేసి తమ అమర వీరుడిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హరిత, ఐటీడీఏ పీవో మంద మకరందు, ఎస్పీ నితికా, ఎమ్మెల్యే కోవ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గిరిజన నాయకులు, పెద్దల సమక్షంలో సంప్రదాయ పూజలు నిర్వహించి కుమురం భీంకు ఘనంగా నివాళులర్పించారు. ఆదివాసీ సమాజంలో ప్రకృతికి, పూర్వీకులకు, తమ జాతి కోసం పోరాడిన వీరులకు ప్రత్యేక స్థానం ఉంది. తరతరాలుగా వస్తున్న ఆచారాలను పాటిస్తూ తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం గిరిజనుల ప్రత్యేకత. ఈ నేపథ్యంలో కుమురం భీం వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సంప్రదాయ పూజలు ఆదివాసీల ఐక్యతను, తమ మూలాల పట్ల వారికున్న గౌరవాన్ని చాటిచెప్పాయి.

పూలమాలలతో ఘన నివాళులు...

కుమురం భీం వర్ధంతి కార్యక్రమానికి హాజరైన మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబు, కలెక్టర్ హరిత, ఐటీడీఏ పీవో మంద మకరందు తదితరులు ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన హక్కుల కోసం కుమురం భీం చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.కుమురం భీం జీవితం ఆదివాసీల ఆత్మగౌరవానికి, హక్కుల సాధనకు ప్రతీకగా నిలిచిందని ఆయనను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఆయన చూపిన పోరాట మార్గం గిరిజన సమాజానికి నేటికీ స్ఫూర్తిదాయకమని గుర్తుచేసుకున్నారు.

జల్, జంగల్, జమీన్ కోసం పోరాటం

అడవి, భూమి, నీటిపై ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం కుమురం భీం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. గిరిజనుల జీవన విధానాన్ని, వారి హక్కులను కాపాడేందుకు ఆయన సాగించిన ఉద్యమం ఆదివాసీ సమాజంలో చెరగని ముద్ర వేసింది. అణచివేతకు వ్యతిరేకంగా నిలిచి, తమ హక్కుల కోసం పోరాడాలనే స్ఫూర్తిని ఆయన అందించారు.అందుకే కుమురం భీం వర్ధంతి ఆదివాసీలకు కేవలం సంస్మరణ కార్యక్రమం మాత్రమే కాదు.. తమ చరిత్రను, సంస్కృతిని, హక్కుల కోసం సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకునే సందర్భం. ప్రతి ఏటా జోడేఘాట్‌కు తరలివచ్చే గిరిజనులు తమ అమర వీరుడికి నివాళులర్పిస్తూ ఆయన ఆశయాలను స్మరించుకుంటున్నారు.

ఆదివాసీ జనసంద్రోహంతో కిటకిటలాడిన జోడేఘాట్

కుమురం భీం వర్ధంతిని పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు తరలిరావడంతో జోడేఘాట్ పరిసరాలు సందడిగా మారాయి. గిరిజనుల సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, భీం స్మరణతో కార్యక్రమ ప్రాంగణం ప్రత్యేకతను సంతరించుకుంది. తమ జాతి కోసం ప్రాణాలర్పించిన వీరుడికి నివాళులర్పించేందుకు చిన్నా పెద్దా తేడా లేకుండా గిరిజనులు తరలివచ్చారు.సంప్రదాయ పూజలతో ప్రారంభమైన వర్ధంతి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన నాయకులు పాల్గొని కుమురం భీం త్యాగాలను స్మరించుకున్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన జోడేఘాట్ మరోసారి గిరిజనుల ఐక్యతకు వేదికగా మారింది. అమర వీరుడికి జోహార్లు అర్పిస్తూ.. ఆయన పోరాట స్ఫూర్తిని తరతరాలకు అందించాలనే సంకల్పంతో ఆదివాసీలు ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు



నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి

వ్యవసాయ శాఖ ఏవో ఆనంద్

ఖేత్ బచావో అభియాన్ పై అవగాహన కార్యక్రమం



జననినాదం,సిర్పూర్ (యు) 26: రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏవో ఆనంద్ అన్నారు. ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా మండలంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధిక నీరు అవసరమయ్యే పంటల సాగుపై స్థానిక నీటి లభ్యతను బట్టి నిర్ణయం తీసుకోవాలన్నారు. తక్కువ నీటితో పండే శనగ, జొన్న వంటి పంటలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. పంటల మార్పిడితో నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ భూగర్భ జలాలను సంరక్షించాలని, భవిష్యత్తు తరాలకు నీటి వనరులను అందించేందుకు రైతులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఉప్పసర్పంచ్ పెందోర్ రాము, కోత్తురి ఆంధ్రయ్య,ఏఈవో శేఖర్, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులకు 28న ధ్రువపత్రాల పరిశీలన, వ్రాత పరీక్ష

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 26: జిల్లా పరిధిలో జాతీయ ఆయుష్ మిషన్ క్రింద ఆయుష్ పబ్లిక్ హెల్త్ కార్యక్రమాల నిర్వహణకు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 28వ తేదీన ధ్రువపత్రాల పరిశీలన తో పాటు వ్రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన, అనంతరం ఉదయం 11 గంటలకు వ్రాత పరీక్ష ఉంటుందని తెలిపారు. మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నిర్దేశిత తేదీ, సమయానికి అవసరమైన ధ్రువపత్రాలతో హాజరు కావాలని తెలిపారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 26: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎ.ఈ.ఆర్.ఓ.లు తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లతో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన, అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో తప్పనిసరిగా ఉండాలని, అనర్హుల వివరాలు ఖచ్చితంగా ఉండకూడదని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎ.ఈ.ఆర్.ఓ.లు, సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేయడం జరుగుతుందని, నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ రీ సర్వే పనుల నిర్వహణ కొరకు రోవర్ల కొనుగోలు

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 26: భూ రీ సర్వే పనుల నిర్వహణ కోనం అవసరమైన జిఎన్ఎన్ఎస్ రోవర్ వరికరాల కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో అవసరమైన రోవర్ల కొనుగోలు కొరకు ఈ.ఓ.ఐ. ప్రక్రియ ద్వారా ఆసక్తిగల సంస్థల వివరాలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. భూ రీ సర్వే పనులకు అవసరమైన సాంకేతిక ప్రమాణాలు, పరికరాల పనితీరు తదితర అంశాలకు వరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ రీ సర్వే పనులను మరింత ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించేందుకు ఆధునిక సర్వే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు.

అనంతరం పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సి ఎం ఆర్ డెలివరీ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లులకు సంబంధించిన సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం పంపిణీలో మిగిలి ఉన్న డెలివరీలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి రావాల్సిన బకాయి మొత్తాల రికవరీ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. సిఎంఆర్ లక్ష్యాల సాధనలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలి

ఎల్‌నినో నేపథ్యంలో ఉద్యోగులకు బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న సూచన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి అక్టోబర్,26: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే నేపథ్యంలో నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న ఉద్యోగులకు సూచించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు విద్యుత్తును అవసరమైనప్పుడు మాత్రమే వినియోగిస్తూ పొదుపు చర్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మణుగూరులోని బీటీపీఎస్‌లో సోమవారం మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో బి. బిచ్చన్న మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సూచనలు చేస్తోందని తెలిపారు. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యుత్ ఉద్యోగులపై మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

కర్మాగారంలో నీటి వృథాను నివారించేందుకు పైప్‌లైన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, ఎక్కడైనా లీకేజీలు గుర్తిస్తే తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అవసరమైన సమయాల్లో మాత్రమే లైట్లను వినియోగిస్తూ విద్యుత్ పొదుపునకు కృషి చేయాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ అవసరాలు పెరిగిన నేపథ్యంలో బీటీపీఎస్ నుంచి అధిక విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండటం హర్షణీయమని బిచ్చన్న పేర్కొన్నారు. సంస్థ పనితీరుపై జెన్‌కో ఉన్నతాధికారులు సైతం సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఉద్యోగుల సమష్టి కృషి, అంకితభావం వల్లే సంస్థ మెరుగైన పనితీరు కనబరుస్తోందని అభినందించారు.

ఇదే స్ఫూర్తితో ఉద్యోగులందరూ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ బీటీపీఎస్‌కు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ సూపరింటెండింగ్ ఇంజనీర్లు మురళీకృష్ణ, డబ్ల్యు. రమేష్ బాబు, టి. శ్రీనివాసరావు, సిహెచ్. రామ్మోహన్‌తో పాటు వలువురు అధికారులు, అసోసియేషన్ ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీఎం ఇంటి ముట్టడికి యత్నం.. తెలంగాణ ఉద్యమకారుల అరెస్ట్



కరీంనగర్ అక్టోబర్ 26: సీఎం ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర కార్యదర్శి బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమకారులను ఆపలేరని, తమ హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. నగర అధ్యక్షుడు గొడిశల రమేశ్ మాట్లాడుతూ తెలంగాణ సాధించిన తమకు ఉద్యమం కొత్త కాదని, హక్కుల సాధన కోసం పోరాడుతామని తెలిపారు. అరెస్టయిన వారిలో బొల్లం లింగమూర్తి, గొడిశల రమేశ్, పొన్నం శ్రీధర్ గౌడ్, మంద వెంకన్నతో పాటు వలువురు ఉద్యమకారులు, మహిళా నాయకులు ఉన్నారు.

ఆదివాసీల హక్కుల కోసం

కొమురం భీం పోరాటం చిరస్మరణీయం

జల్.. జంగల్.. జమీన్ కోసం పోరాడిన యోధుడి ఆశయాలను సాధించాలి

జోడేఘాట్‌లో 86వ వర్ధంతి కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, సీతక్క









జననినాదం,కెరమెరి ,సిర్పూర్(యు), అక్టోబర్ 26: ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం పోరాడిన కొమురం భీం త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మహిళా--శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. కొమురం భీం 86వ వర్ధంతి సందర్భంగా సోమవారం కెరమెరి మండలంలోని మండలం జోడేఘాట్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్ లో పాల్గొని భీం విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ నందర్భంగా ఏర్పాటు చేసిన నభలో మంత్రులు మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల పరిరక్షణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

గిరిజన ప్రాంతాల అభవృద్ధికి ప్రత్యేక చర్యలు

గిరిజనుల ఆరాధ్య దైవమైన కొమురం భీం ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆదివాసీల సంక్షేమం, ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు మారుమూల ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, తాగునీరు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని తెలిపారు. రానున్న బడ్జెట్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.గిరిజనులకు సంబంధించిన జీవోలను అమలు చేసే అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. సంబంధిత జీవోల అమలుకు పూర్తిస్థాయి అధికారిక ఉత్తర్వులు త్వరలో జారీ చేసే బాధ్యతను గిరిజన సంక్షేమ శాఖ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఐటీడీఏలకు పూర్వ వైభవం తీసుకురావడంతోపాటు పోడు భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. అర్హులైన గిరిజనులకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, విద్యుత్ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులకు కాస్మెటిక్, డైట్ ఛార్జీలు పెంచడంతోపాటు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ ప్రయోజనాలు, అటవీ శాఖ అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు అధికారుల కమిటీని పంపిస్తామని మంత్రి వెల్లడించారు. అక్కడి ఉత్తమ విధానాలను పరిశీలించి, అవసరమైన వాటిని రాష్ట్రంలో అమలు చేస్తామని తెలిపారు.



ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ..

ఆదివాసీల ఆత్మగౌరవం కోసం కొమురం భీం ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. గిరిజనుల అటవీ సమస్యలను పరిష్కరించడంతోపాటు మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు.వెడ్మా బోజ్జు పటేల్ మాట్లాడుతూ.. గిరిజన గ్రామాల్లో రహదారులు, రవాణా, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని కోరారు. కొమురం భీం ఆశయాల సాధనకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీక భీం

జల్.. జంగల్.. జమీన్ కోసం పోరాడిన కొమురం భీం ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల హక్కులు, స్వయం పాలన కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కొమురం భీం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సమ్మక్క--సారలమ్మ, బిర్సా ముండా వంటి మహనీయుల పోరాట స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గిరిజన ప్రాంతాల్లో పనిచేసే అధికారులు మానవత్వంతో, అంకితభావంతో వ్యవహరించాలని సూచించారు. ఆదివాసీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించాలన్నారు. యువత విద్యపై దృష్టి సారించి ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఆసిఫాబాద్ జిల్లాలో సుమారు 8 వేల ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు లభించిందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, ఇళ్లు, తాగునీరు, విద్యుత్, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. పర్యాటక అభివృద్ధికి రూ.5 కోట్లు, రహదారుల అభివృద్ధికి రూ.180 కోట్లతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.



గిరిజనులకు పథకాలు అందించాలి.

ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్ మాట్లాడుతూ.. కొమురం భీం ఆదివాసీల ముద్దుబిడ్డ, జాతిరత్నమని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తితో గిరిజన ప్రాంతాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు గిరిజనులకు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని సూచించారు. ఎస్టీఎఫ్‌డీ, జన్‌మన్, ఆర్టికల్ 275(1) కింద వచ్చే కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలని కోరారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఉద్యోగ నియామకాల సందర్భంగా గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు.



లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు

కార్యక్రమంలో భాగంగా మంత్రులు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను అందజేశారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. అంతకుముందు వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రులు, అధికారులు సందర్శించారు. గుస్సాడీ, చిన్నారుల సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో కొమురం భీం మనుమడు కొమురం సోనే రావు, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ జోయల్,ఉత్సవ కమిటీ చైర్మన్ పెందూర్ రాజేశ్వర్,సర్పంచ్ ఆత్రం భీంరావు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు

కలెక్టర్ హరీత మాట్లాడుతూ.. కొమురం భీం పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గిరిజనుల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులను పరిరక్షిస్తూ వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి గిరిజన గ్రామానికి నిరంతర తాగునీరు అందించేందుకు కెరమెరి సమీపంలో రూ.60 కోట్లతో ఇంటెక్‌వెల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మారుమూల గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు విద్య, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.



ఎస్పీ నిఖితా పంత్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, పిల్లలను చదివించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. గిరిజన గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే కొమురం భీంకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ పీవో మంద మకరందు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను వివరించారు. గోండి భాషలో ప్రసంగించి గిరిజనులను ఆకట్టుకున్నారు.

గిరిజన సమస్యలను పరిష్కరించాలి...

ప్రజాదర్బార్‌లో అధికారుల తీరుపై ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అసంతృప్తి....



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26: కొమురం భీం 86వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పాల్గొని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాదర్బార్ కేవలం వేడుకల నిర్వహణకే పరిమితం కాకుండా, వారి సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా ఉండాలని అన్నారు. ఐటీడీఏ, అటవీ శాఖ అధికారుల పనితీరులో మార్పు రావాలని సూచించారు. మారుమూల గిరిజన గ్రామాల్లో రహదారులు, వైద్య సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అటవీ శాఖ అనుమతుల సమస్యతో బీటీ రోడ్ల నిర్మాణానికి ఆటంకాలు ఎదురవుతున్నందున ప్రత్యామ్నాయంగా మెటల్ రోడ్లు నిర్మించాలని కోరారు. గతంలో ఐటీడీఏ ద్వారా గిరిజనులకు అందిన ఉపాధి, రుణాలు, ఇతర సంక్షేమ పథకాలు ప్రస్తుతం ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు.ఈసారి వర్ధంతి వేడుకలకు గిరిజనులు తక్కువ సంఖ్యలో హాజరు కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గిరిజనులకు సరైన ప్రచారం, వసతులు కల్పించడంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు సమస్యల పరిష్కారం కోసం వచ్చే గిరిజనుల పట్ల అధికారులు మర్యాదగా వ్యవహరించాలని అన్నారు.వచ్చే ఏడాది కొమురం భీమ్ వర్ధంతి వేడుకలకు ముఖ్యమంత్రిని ఆహ్వానించాలని కోరారు. జీవో నం.49ను శాశ్వతంగా అమలు చేయడంతోపాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొమురం భీమ్ సేవలు చిరస్మరణీయం

జోడేఘాట్‌లో ఘనంగా నివాళులర్పించిన కమిషనర్ దివ్య దేవరాజన్



జననినాదం,కెరమెరి ,సిర్పూర్(యు), అక్టోబర్ 26: ఆదివాసీల హక్కుల కోసం సాయుధ పోరాటం సాగించిన కొమురం భీం సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అన్నారు. కొమురం భీం 86వ వర్ధంతిని పురస్కరించుకుని కెరమెరి మండలం జోడేఘాట్‌లోని కొమురం భీం స్మృతివనంలో సోమవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సమాధి వద్ద ఘనంగా అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి పాల్గొని కొమురం భీమ్‌కు నివాళులర్పించారు. అంతకుముందు జోడేఘాట్‌కు చేరుకున్న కమిషనర్‌కు అధికారులు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు.కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసీ గిరిజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

కమాన్ పూర్ అక్టోబర్ 26. కమాన్ పూర్ మండలం లో మృతి చెందిన నంది సంతోష్ కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. గుండారం లో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నంది సంతోష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలో ల రైస్ బ్యాగ్ ను అందించి కుటుంబ సభ్యులకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దండే కిషన్ మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య మాజీ ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి నాయకులు రాచకొండ రవి బోయిని బాలకృష్ణ జంగిలి అంజన్న పిడుగు గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షికి ఘనంగా నివాళులర్పించిన సీపీ గౌష్ ఆలం, ఐపీఎస్



కరీంనగర్ అక్టోబర్ 26: మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ-- మానవాళికి సత్యం, ధర్మం, నైతిక విలువలను బోధించిన వాల్మీకి మహర్షి చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 26: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల నమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీకి చెందిన మొహమ్మద్ గౌస్ పట్టణంలోని కూరగాయల మార్కెట్, బెల్లంపల్లి బస్తీ ప్రాంతాలలో రహదారి, మురుగు కాలువల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో నా కాఫ్ ఒప్పందం రద్దు చేయాలని, నంక్షేమ గురుకులాలు, వనతి గృహాలలో నంక్షోభాన్ని పరిష్కరించాలని కోరారు. దండేపల్లి మండలం మోకాసిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్ జి టి బి.దేవకి తనకు ఇన్ సర్వీస్ బి.ఈడి. చేసేందుకు అనుమతించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలోని ఎస్.సి. కాలనీవాసులు తమ కాలనీకి సమీపంలో అక్రమంగా నిర్వహిస్తున్న మట్టి ఇటుక బట్టి వలన కలుగుతున్న వాయు కాలుష్యం, ప్రజారోగ్యం, పర్యావరణ నష్టాలపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన చెట్టి శ్రీనివాస్ తనకు గురిజాల శివారులో గల భూమిలోకి కొందరు పి ఓ టి చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా ఆక్రమించుకొని పట్టా పొందారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన సల్లూరి దుర్గయ్య గ్రామ శివారులో గల బీడు భూములను వ్యవసాయ భూములుగా చూపించి రైతుబంధు తీసుకుంటున్న విషయంపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 66 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, బి.సి. సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బన్సీలాల్, అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని, వివిధ భాషలలోకి అనువదించబడిన ఈ మహాకావ్యం ఎంతోమందికి సుపరిచితమని తెలిపారు. రామాయణంలోని గొప్ప సందేశాలు, విలువలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరించాలని సూచించారు. మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించుకోవడం సంతోషకరమని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహనీయుల గొప్పతనం, వారి జీవిత విశేషాలు భవిష్యత్ తరాలకు తెలుస్తాయని తెలిపారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆదర్శాలను అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్థులను వేంటనే పరిష్కరించాలి.



జయశంకర్ భూపాలపల్లి.అక్టోబర్ 26:ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా మొత్తం 70 దరఖాస్తులు ప్రజల నుండి అందినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణిలో దరఖాస్తులు అందచేస్తున్నారని తెలిపారు. అర్జీలను అధికారులు పరిశీలించి నత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా, అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా వారంలోగా చర్యలు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీలపై తీసుకున్న చర్యలు, పరిష్కార స్వభావాన్ని ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుండి వంతెన కోసం గ్రామస్థుల సైకిలు యాత్ర

ముఖ్యమంత్రి కార్యాలయం వరకు యాత్ర – మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26: గుండి వంతెనను పూర్తి చేయాలని కోరుతూ గుండి గ్రామ యువత, గ్రామస్థులు సైకిలు యాత్ర చేపట్టారు.జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గుండి గ్రామానికి వెళ్లే దారిలో వంతెన పనులు ఏండ్లుగా అసంపూర్తిగా ఉన్నాయి. దీని వల్ల ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. గర్భిణులు, రోగులు, విద్యార్థులు, కూలీలు జిల్లా కేంద్రానికి రావాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయంలో రోగుల బండి కూడా గ్రామంలోకి రాలేకపోతోంది.పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో, తమ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రామ యువత హైదరాబాదు వరకు సైకిలు యాత్రగా బయలుదేరారు.జిల్లా బాధ్యత మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా పాలనాధికారి పలుమార్లు వంతెనను చూసినా నిధులు మంజూరు కాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి వంతెన పనులు పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.ఈ సైకిలు యాత్రకు ప్రజాతంత్ర యువజన సమాఖ్యతో పాటు పలు ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి.

చెన్నూర్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

గోదావరి పుష్కరాల పనులు, పర్యాటక అభివృద్ధి, గ్రామీణ రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సమస్యల తక్షణ పరిష్కారం

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద







జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 26: చెన్నూర్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్ని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం చెన్నూర్ పట్టణంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. భాస్కర్, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి లతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూరు పట్టణానికి నూతన రూపు తీసుకురావాలనే ఉద్దేశంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారుల సహకారంతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరిగిందని, బైపాస్ రోడ్డును రికార్డు సమయంలో పూర్తి చేసామని తెలిపారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన వ్యాపారులకు అండగా, హామీ మేరకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రస్తుతం 20 షాపుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, అర్హులైన వ్యాపారులకు మరో 50 షాపుల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజారోగ్య-మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో 5 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో పట్టణంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ జంక్షన్ నుండి పెద్ద చెరువు (రావి చెట్టు) వరకు బి.టి. రోడ్డు విస్తరణ, రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువల నిర్మాణం, సెంట్రల్ మీడియన్ నిర్మాణం, లైటింగ్ ఏర్పాటు, మహంకాళి ఆలయం నుండి జాతీయ రహదారి 63 (గోదావరి రోడ్డు) వరకు 3 కోట్ల 50 లక్షల రూపాయలతో సి.సి. రోడ్డు విస్తరణ, జాతీయ రహదారి 63 నుండి గోదావరి పుష్కర ఘాట్ వరకు 6 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు విస్తరణ, సెంట్రల్ మీడియన్, లైటింగ్ ఏర్పాటు, పుష్కర ఘాట్ సమీపంలో 50 లక్షల రూపాయల వ్యయంతో హైమాస్ లైటింగ్ ఏర్పాటు కొరకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో చెన్నూర్ పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు 70 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, పుష్కరాల ఘాట్లకు వెళ్లే రహదారిపై ఇప్పటికే కొంతమేర సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భక్తులకు రాకపోకలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులు, ఇతర మౌలిక గృహానికి అవసరమైన నిధుల కేటాయింపు, సంబంధిత అభివృద్ధి చర్యలపై దృష్టి సాధించడం జరిగిందని తెలిపారు. పర్యాటకరంగ అభివృద్ధిలో భాగంగా జైపూర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని మొసళ్ళ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలోని గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్ల సౌకర్యం కల్పించేందుకు తగిన ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ పనులలో జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. సుద్దాల గ్రామంలో ఇసుక సరఫరాకు సంబంధించి లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వార్డులలో ఇళ్ల నిర్మాణ పురోగతిని ప్రజా ప్రతినిధులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణాలు ప్రారంభించని / నెమ్మదిగా కొనసాగుతున్న ఇండ్లను గుర్తించి లబ్ధిదారులకు సహకరించాలని తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పనుల అమలులో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బైపాస్ సమీపంలో 6 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతుండగా, మరో ప్రాంతంలో సుమారు 3 కోట్ల 50 లక్షల రూపాయలతో రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్ తదితర సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్ పనులను వేగవంతం చేయడం జరుగుతుందని, 2 వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్ పనులు దాదాపు పూర్తయ్యాయని, 3వ ట్యాంకు పనులను త్వరితగతిన పూర్తి చేసి నీటి సరఫరాను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. అన్ని వార్డులలో సోలార్ హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులతో పాటు ఆసుపత్రి, విద్యాసంస్థలు, ఇతర ప్రజా సౌకర్యాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జైపూర్ మండలం వేలాల గ్రామంలో మల్లన్న స్వామిని దర్శించుకుని, గోదావరి తీరంలో నీటిపారుదల- ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 4 కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో పుష్కర ఘాట్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్, ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. గోదావరి పుష్కరాల అభివృద్ధి పనుల కోసం 70 కోట్ల రూపాయలు, చెన్నూర్ లోని శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మొసళ్ల పార్కు అభివృద్ధికి నిధులు కేటాయించి, గాంధారి మైసమ్మ ఆలయం తదితర ప్రాంతాలను అనుసంధానిస్తూ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ పవర్ ప్లాంట్ విస్తరణ ద్వారా సుమారు 5 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. సింగరేణి సంస్థకు చెందిన ఆర్‌కే ఓసీ గని ప్రారంభంతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. మందమరిలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా యువతకు జర్మన్ భాషలో శిక్షణ అందించి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం సుమారు 70 మంది శిక్షణ పొందుతున్నారని, అర్హత సాధించిన వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లో 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, మందమర్రిలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గంలో 12 వేల నుంచి 15 వేల ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని, ఇప్పటికే సుమారు 5 వేల ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వాతావరణ పరిస్థితులను ప్రజలందరూ సమిష్టిగా ఎదుర్కోవాలని, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రజాధనాన్ని సమర్థంగా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

[redacted]

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

సమయపాలన పాటించాలని అధికారులకు ఆదేశం



నిజామాబాద్, అక్టోబర్ 26 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 121 ఫిర్యాదులు అందాయి. అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, మున్సిపల్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్లతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని, పెండింగ్ అర్జీలను వెంటదివెంట పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇదిలాఉండగా, ప్రజావాణి కార్యక్రమానికి పలువురు అధికారులు గైర్హాజరు కావడం, కొంతమంది ఆలస్యంగా హాజరు కావడాన్ని గమనించిన కలెక్టర్, ప్రతి ఒక్కరు విధిగా సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అయ్యే నిర్ణీత సమయం ఉదయం 10.30 గంటల వరకు అధికారులు అందరూ హాజరు అయి ఉండాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్లవద్దని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నెలకొని ఉన్న పరిస్థితుల గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు అవగాహన సదస్సులలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

నిజామాబాద్, అక్టోబర్ 26 : ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. సమాజంలో సత్ప్రవర్తన, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు వాల్మీకి బోధనలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.మహర్షి వాల్మీకి చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయికుమార్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు నరేష్, బీసీ సంఘాల నాయకులు బుస్స ఆంజనేయులు, రాజేశ్వర్, బస్సాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం పట్టుదలకు మారు పేరు

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



మహబూబ్‌నగర్, అక్టోబర్ 26 : వాల్మీకి మహర్షి జీవితం పట్టుదలకు మారు పేరు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి రామాయణం రచించి విలువలను చాటి చెప్పినారన్నారు. మార్పు మనిషి జీవితాన్ని మహోన్నతంగా మారుస్తుంది అని నిరూపించిన మహర్షి వాల్మీకి జీవితం మనందరికి ఆదర్శమని పేర్కొన్నారు. మనిషిని గొప్పవాడిని చేసేది అతని పుట్టుక కాదు, అతని ఆలోచనలు, ఆచరణ, వ్యక్తిత్వం అనడానికి ఆదికవి వాల్మీకి జీవితమే నిదర్శనం అని తెలిపారు. వాల్మీకి సామాజిక వర్గం అభివృద్ధికి కె.సి.ఆర్ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. చెల్లప్ప కమిషన్ ఏర్పాటు చేసి ఎస్.టి జాబితాలో చేర్చడానికి సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, గంధం పరంజ్యోతి, కె. మాణిక్యం, ఉంగ్లం తిరుమల్, వేణు గోపాల్, దేవర్ల నరసింహ, నీలస్వామి, పెద్దముక్కల రవి, చిట్యాల రాము పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



కోనరావుపేట : రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తూ వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాసేవ చేసే నాయకులను గుర్తించి పదవులు కల్పించామని తెలిపారు. పదవులు పొందిన వారు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.రైతుల పాదాలకు ముల్లు గుచ్చుకుంటే, దానిని పంటితో తీసినంత బాధ్యతతో ప్రజాప్రతినిధులు పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ఏడు రకాల సన్న వడ్లను సాగు చేసిన రైతులకు నేడు మంచి ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం రైతులు వ్యవసాయాన్ని వండుగలా చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. రూ.2 లక్షలలోపు పంట రుణాలు తీసుకున్న 25 వేల కుటుంబాలకు రూ.20,600 కోట్ల మేర రుణమాఫీ చేసినట్లు వివరించారు. రైతులకు తిరిగి రుణాలు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని, పదేళ్లలో పంపిణీ చేయని రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందించామని పేర్కొన్నారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు..: పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు అర్హులైన నిరుపేదలకు మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను సుమారు రూ.1,000 కోట్లతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కోనరావుపేట మండలంలో సుమారు 1,500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేశామని వివరించారు. గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన పనులను తిరిగి ప్రారంభించి అభివృద్ధికి బాటలు వేస్తున్నామని పేర్కొన్నారు. మల్కపేట ప్రాజెక్టు ద్వారా మండలంలోని పది గ్రామాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు.

రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు కృషి..: మండలంలో వ్యవసాయ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో 40 ఎకరాల్లో రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు జరుగుతోందని, అందుబాటులోకి వస్తే రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాగులో మెళకువలు, ఇతర సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ స్థాయి నుంచి ఎదిగి, ప్రజల ఆశీర్వాదంతో నేడు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు.

ఆత్మహత్యకు అనుమతివ్వండి

ప్రజావాణిలో కుటుంబం వినతి



జగిత్యాల : తనకు న్యాయం జరగడం లేదని, కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకునేందుకు అనుమతినివ్వాలని కోరుతూ మెట్‌పల్లికి చెందిన మ్యాడం గోవర్ధన్ తన భార్యా పిల్లలతో కలిసి ప్రజావాణికి వచ్చి తన ఆవేదనను అధికారుల ముందు వెళ్లగక్కాడు. మెట్పల్లి-వెల్లుల్ల రోడ్డులో 2021లో నలుగురు భాగస్వాములుగా తనకు చెందిన షెట్టర్ లో మెడికల్ షాప్ ఏర్పాటు చేసినట్లు గోవర్ధన్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఒప్పందం ప్రకారం ఐదేళ్ల గడువు ముగిసి రెండు నెలలు గడుస్తున్నా షాపును తనకు తిరిగి అప్పగించడం లేదని ఆరోపించాడు. తన భాగస్వామి సంతోష్‌ను షాపు అప్పగించాలని కోరితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని, దీంతో షాపు వద్దకు వెళ్లేందుకు కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం జరిగే మార్గం కనిపించడం లేదని, తీవ్ర నిస్సహాయ స్థితిలో ఉన్నానని పేర్కొన్న గోవర్ధన్.. తన కుటుంబంతో సహా ఆత్మ హత్య చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను వేడుకు న్నాడు. తన సమస్యను పరిష్కరించి న్యాయం చేయకపోతే చావే దిక్కని మీడియా ఎదుట కన్నీటిపర్యంతమయ్యాడు. గోవర్ధన్ సమర్పిం చిన ఫిర్యాదును పరిశీలించిన ప్రజావాణి అధికారులు తదుపరి చర్యల నిమిత్తం పోలీసు అధికారులకు బదిలీ చేశారు.

పోక్సో చట్టం పై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్



సుల్తానాబాద్ : పోక్సో చట్టం పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. సోమవారం పాన్ ఇండియా సురక్షిత్ బచపాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీ హైస్కూల్ బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేశ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి 31 వరకు పోక్సో చట్టం పై విద్యార్థినీవిద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లలోపు బాలబాలికలకు పోక్సో చట్టం వర్తిస్తుందని, చట్టంలో పొందుపరిచిన అంశాల ఆధారంగా బాలబాలికలకు రక్షణ ఉంటుందని తెలిపారు.

సోషల్ మీడియా పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల వలలో పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలికలకు ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించినట్లయితే, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు ఆకారపు సరోత్తం రెడ్డి, బొయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, వేముల స్నేహ, స్కూల్ ప్రిన్సిపాల్ దివాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

యువతకు సవాల్!

రామగిరి ఖిల్లా ట్రెక్కింగ్ చేసిన ఎంపీ వంశీకృష్ణ



- ట్రెక్కింగ్‌లో విజేతగా నిలిచిన వారికి వన్‌ప్లస్ ఫోన్ బహుమతి

- 10 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణం.. ఏడు గేట్లు, రెండు సరస్సులు దాటి నాలుగు గుట్టల అధిరోహణ

- రామగిరి ఖిల్లా పర్యాటక అభివృద్ధికి రోప్‌వే ఏర్పాటుకు ఎంపీ ప్రత్యేక చొరవ

మంథని, అక్టోబర్ 26 (నేటి ఇజం): పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ చారిత్రక రామగిరి ఖిల్లాలో సాహసోపేత ట్రెక్కింగ్ నిర్వహించారు. సుమారు 10 కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణిస్తూ ఖిల్లాలోని చారిత్రక ప్రదేశాలు, పురాతన ఆలయాలు, ప్రకృతి అందాలను స్వయంగా పరిశీలించారు. ఏడు గేట్లు, రెండు సరస్సులు దాటి, నాలుగు గుట్టలను అధిరోహించి ఖిల్లా పైభాగానికి చేరుకున్నారు. అక్కడి శివాలయం, శ్రీరామచంద్ర స్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

యువతకు ఎంపీ వంశీకృష్ణ సవాల్.. విజేతకు వన్‌ప్లస్ ఫోన్!: రామగిరి ఖిల్లాలో ట్రెక్కింగ్ చేసిన ఎంపీ వంశీకృష్ణ యువతకు సవాల్ విసిరారు. యువతలో ఫిట్‌నెస్, సాహస క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు చారిత్రక ప్రదేశాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ సవాల్‌ను ప్రకటించారు. ఈ సవాల్‌లో విజేతగా నిలిచిన వారికి వన్‌ప్లస్ ఫోన్‌ను బహుమతిగా అందించనున్నట్లు వెల్లడించారు. ఎంపీ స్వయంగా ట్రెక్కింగ్ చేయడం యువతకు స్ఫూర్తినిచ్చేలా నిలిచింది.



రామగిరి ఖిల్లాకు రోప్‌వే.. పర్యాటక రంగానికి కొత్త ఊపు: తెలంగాణ చారిత్రక వారసత్వంలో ప్రత్యేక స్థానం కలిగిన రామగిరి ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఖిల్లాకు రోప్‌వే ఏర్పాటుకు కేంద్ర స్థాయిలో కృషి చేసి నిధుల మంజూరుకు ప్రయత్నాలు చేయడం ద్వారా పర్యాటక అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.రోప్‌వే అందుబాటులోకి వస్తే వృద్ధులు, మహిళలు, చిన్నారులు సహా పర్యాటకులు ఖిల్లాను సులభంగా సందర్శించే అవకాశం ఉంటుంది. పర్యాటకుల సంఖ్య పెరగడంతో మంథని ప్రాంతానికి గుర్తింపు లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉంది.చారిత్రక సంపదకు ప్రపంచస్థాయి గుర్తింపు లక్ష్యం: రామగిరి ఖిల్లాలోని పురాతన కోట నిర్మాణాలు, ఆలయాలు, సరస్సులు, ప్రకృతి అందాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయవచ్చనే ఆశాభావం వ్యక్తమవుతోంది. చారిత్రక సంపద పరిరక్షణతో పాటు పర్యాటక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తే మంథని ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. రామగిరి ఖిల్లాను పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దడం, స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంపొందించడం లక్ష్యంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేస్తున్న ప్రయత్నాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఇంకెన్నాళ్లు... పదవుల కోసం... వెయిటింగ్..



హైదరాబాద్, : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉంది. గడచిన మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తుంది. కానీ ఇప్పటికి ఆ పార్టీలో జాప్యం.. నిర్లక్ష్యం.. కొనసాగుతూనే ఉన్నాయి.. అసలు ఈ పరిస్థితికి కారణమెవ్వరు.. ఇలానే కొనసాగితే వచ్చే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రాగలుగుతుందా.. అసలు ఇంతటి జాప్యం ఎందుకు జరుగుతోంది.. ఇవే ప్రశ్నలు ఇప్పుడు ఆ పార్టీ క్యాడర్లో వినిపిస్తున్నాయి.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్.. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు.. కేడర్ కోసం కల్పించాల్సిన అవకాశాల మీద భేటీ నిర్వహించారు. ఎప్పటి మాదిరిగానే భారీ జెండాను తెర ముందుకు తీసుకొచ్చారు. పార్టీ కమిటీ లో నియామకాలను పూర్తి చేయాలని నిర్ణయించారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్పొరేషన్ చైర్మన్ ల పదవులకు గడువులు ముగియడంతో.. రెన్యువల్ చేయాలని అనుకున్నారు.. ఖాళీ అయ్యే గవర్నర్ కోట ఎమ్మెల్సీలను భర్తీ చేయాలని భావించారు.. సీఎం చాలా విస్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో.. ఇవన్నీ కూడా అమలు అవుతాయని అందరూ అనుకున్నారు. కానీ, ఇవి చర్చలకే పరిమితమవుతాయని.. ఏదో అప్పటికప్పుడు సమావేశాలలో నిర్ణయాలు తీసుకుంటారని.. త్వరలోనే భర్తీ చేస్తామని ప్రకటిస్తారని.. ఆ తర్వాత అడుగు కూడా ముందుకు వేయాలని కార్యకర్తలు చెబుతున్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారులకు వచ్చి మూడు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ పదవుల భర్తీ వ్యవహారం ఇప్పటికీ పూర్తికాలేదు. ఇది ఎప్పటికీ పూర్తికాని ఒక సమస్య లాగా మిగిలిపోయింది. నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం అనేకసార్లు కమిటీలను నిర్ణయించారు అనేక పర్యాయాలు అంతర్గత చర్చ జరిపారు. అధిష్టానం వద్దకు జాబితాలు పంపించారు. అవన్నీ కూడా పంపించినంత వేగంతో వెనక్కి వచ్చేశాయి. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు చాలామంది కార్యకర్తలు కేసులు ఎదుర్కొన్నారు. దబ్బులు ఖర్చు పెట్టుకున్నారు. పోలీస్ దెబ్బలు కూడా తిన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని వారు భావించారు. కానీ ఇంతవరకు ఎలాంటి ఉపశమనం కార్యకర్తలకు లభించలేదు. ఒకవేళ కొంతమందికి పదవులు ఇస్తే.. మిగతావారు పార్టీకి దూరమవుతారని.. అసంతృప్తిని రాజేస్తారని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందువల్లే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవడానికి ఇంతకాలం వేచి చూస్తూ ఉందని సమాచారం.సంస్థ గత నియామకాలు మాత్రమే కాదు వచ్చే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా భావిస్తున్నారు. కానీ పార్టీలో కిందిస్థాయి నాయకులలో ఆ స్థాయిలో కదలిక ఏమాత్రం కనిపించడం లేదు. పట్టభద్రులలో ప్రభుత్వం మీద తీవ్రస్థాయిలో అసంతృప్తి ఉంది. ప్రత్యర్థులు రచిస్తున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కునే స్థాయి పార్టీకి ఉన్నట్టు కనిపించడం లేదు. గవర్నర్ కోట ఎమ్మెల్సీ సీట్ల భర్తీ కోసం ఇప్పటికే చాలామంది నాయకులు ఢిల్లీలో పైరవీలు చేస్తున్నారు. ఆశావహులు కూడా ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఇన్ని రకాల పరిణామాలు జరుగుతున్నప్పటికీ ఒక్క స్థానం విషయంలో కూడా అధిష్టానం ఏకాభిప్రాయాన్ని ప్రదర్శించలేకపోతోంది.

వాస్తవానికి ఒక నిర్ణయం తీసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీలో అనేక రకాలుగా మంతనాలు జరుగుతాయి. సీఎం చేతిలో అధికారం ఉండదు. పీసీసీ అధ్యక్షుడు నిర్ణయాన్ని తీసుకోలేడు. మంత్రులు చెప్పినప్పటికీ మాట చెల్లుబాటు కాదు. మిగతా ప్రజా ప్రతినిధుల విషయంలో కూడా ఇలానే జరుగుతుంది. ప్రతి దానికి అధిష్టానం మాత్రమే ఆమోదముద్ర వేయాలి.. దీనికి తోడు ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ.. హై కమాండ్ ఇలా రకరకాల షరతులు కాంగ్రెస్ పార్టీలో ఉంటాయి. అందువల్లే ఏది త్వరగా అమలు కాదు. ఆచరణలో పడదు. అందువల్లే ఈ సుదీర్ఘ ప్రక్రియ కాంగ్రెస్ పార్టీని నిలిపివేస్తోంది. అధికారులు ఉన్నప్పటికీ నిర్ణయాధికారం లో దూకుడుతనం లేదు. ప్రతి సమస్యను పరిష్కరించకుండా వదిలేయడం.. కాలయాపన చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది. ఇలానే జరిగిపోతే మాత్రం ఈ దసరా కాదు.. వచ్చే దసరాకు కూడా పదవుల భర్తీ కాంగ్రెస్ పార్టీలో పూర్తికాదు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293. **Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197